# చిట్టి కథ

- జెన్



## ఆత్మ

'స్వామీ! నా కలల..
నిండా నీళ్లే.
నా ఇంటిని ముంచేస్తున్నట్టు.
నన్ను చంపేస్తున్నట్టు.
భయంగా ఉంది'
చెప్పాడు ఓ లీడర్.
'అది నువ్వు కబ్జాచేసిన
చెరువు ఆత్మ నాయనా!
నిన్ను వెంటాడుతున్నది'
శూన్యంలోకి చూస్తూ
వివరించాడు జోతిష్కుడు.



## జైలు

అతను..
చిన్న జైలు నుంచి
పెద్ద జైలుకు వచ్చాడు.
ఓ ఖైదీ విడుదల!



## పరిమళం

నీ కోసం..
ప్రపంచంలోనే
అత్యంత ఖరీదైన
అత్తరు కొనాలనుకున్నా.
కానీ, ఆ సుగంధం
నీ సహజ పరిమళాన్ని
మింగేస్తుందన్న భయం.



## రావొద్దు బిడ్డా!

ఏ తండ్రి అయినా
కొడుకు తన దగ్గరికి
రావాలనే కోరుకుంటాడు.
ఆయన మాత్రం..
రావద్దని అనుకున్నాడు.
తండ్రీకొడుకులిద్దరూ
ఒకే వృద్ధాశ్రమంలో
ఉండటం ఇబ్బంది కదా!



## దోస్త్

ఒంటరితనం భరించలేక
రెస్టారెంట్‌కు వెళ్లాడు.
స్నేహ బృందాలతో
సందడి సందడిగా ఉంది.
'ఏం కావాలి సార్?'
అడిగాడు వెయిటర్.
'దోస్త్..' చెప్పాడు.
వెయిటర్‌కు అర్థం కాలేదు.
'దోసె'.. అని సరిదిద్దాడు.